# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 14 | మంగళవారం 14-01-2025 | పేజీలు : 12 | వెల-6






## తెలుగు రాష్ట్ర ప్రజలకు

# సంక్రాంతి శుభాకాంక్షలు



పండగ సందడితో తెలుగు రాష్ట్రాల పల్లెలు

శోభాయమనం అన్న పవన్

భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

అంటూ లేఖ విడుదల చేసిన జనసేనాని

ఈ పండుగవేళ పల్లెలు పిల్లాపాపలతో

కళకళలాడుతుంటే సంతోషంగా ఉందని వ్యాఖ్య

భోగి పండుగ కుటుంబానికి కొత్త వెలుగులు

తేవాలన్న చంద్రబాబు

ప్రజాప్రతినిధులుగా అన్ని వేళలా మీతోనే

ఉంటామని చంద్రబాబు హామీ

భోగి మంటలు ప్రజల జీవితంలో సరికొత్త

కాంతులు తీసుకురావాలని ఆకాంక్షించిన

నారా లోకేశ్

**నంద్యాల బ్యూరో పల్లె వెలుగు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక లేఖను పోస్ట్ చేశారు. "రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సంక్రాంతి. అటువంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తుంది. ఉపాధి కోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగవేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది. పల్లె సౌభాగ్యమే... దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు శుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను" అని జనసేనాని పేర్కొన్నారు


వివరాలు 4లో






## వైద్యం పేరుతో దోపిడీ చేస్తున్న

# చిన్న పిల్లల వైద్యులు



**నంద్యాల బ్యూరో జనవరి13 పల్లె వెలుగు**

దేవుడి తర్వాత దేవుడి స్థానం కల్పిస్తూ సమాజంతో పాటు ఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు గౌరవించే వైద్యులు అభం శుభం తెలియని చిన్నారులకు లేని పోనీ జబ్బులు అపాదిస్తూ వైద్యం పేరుతో కొందరు చిన్నపిల్లల వైద్యులు దోపిడి చేస్తూ జోబులు నింపుకుంటున్నారు, కడుపు నొప్పో ,కాలు నొప్పో తెలియదు కానీ ఏ చిన్న అస్వస్థత వచ్చిన చెప్పడం రాదు కానీ ఏడ్చుడం ఒక్కటే తెలిసిన చిన్నారులను తల్లిదండ్రులు పరుగులు తీసి ఆసుపత్రికి చేరుకుంటే



మేము చెప్పినంత కట్టాలి....

తెల్ల పేపర్ బిల్లే తీసుకోవాలి,

చిన్నారులకు కొత్తరకం జబ్బులు

చూపిస్తూ సొమ్ము చేసుకుంటున్న

వైద్యులు,

కూర్చున్నా... నిలబడినా... వేచి ఉన్నా...

ఇంజక్షన్, మాతరవేసిన.... ఫీజే

అంతా... మా ఇష్టం అంటూ ఆత్మకూరు

పట్టణంలో వైద్య వ్యాపారం చేస్తున్న

చిన్నపిల్లల వైద్యులు,

మా షాపులేనే... మందులు కొనాలి....

బిల్లులు మాత్రం అడగొద్దు,

వైద్యుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేదెవరు,


4లో








## ప్రారంభమైన కుంభమేళా

12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ఈరోజు ఉదయం ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఘనం గా ప్రారంభమైంది. గంగా, యము నా, సరస్వతి నదులు కలిసే ప్రదేశ మైన త్రివేణి సంగమం వద్ద 50 లక్షల మందికి పైగా భక్తులు మొదటి పవిత్ర స్నానం ఆచరించారు. ప్రపం చంలోనే అతిపెద్ద మానవాళి సభగా పేర్కొనబడిన ఈ సహస్రా బ్దాల నాటి కుంభమేళా ఈసారి ప్రయాగ్‌రాజ్‌కు 40 కోట్ల మందికి పైగా భక్తులను తీసుకువస్తుందని అధి కారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం యూపీలోని యోగి ఆదిత్యనాథ్ సర్కా ర్ సుమారు 4,000 హెక్టార్లలో ఏర్పా ట్లు చేసింది. ఇవాల్టి నుంచి ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా కొనసాగనుంది.

ఈరోజు ఉదయం

ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా

ప్రారంభమైన మహా

కుంభమేళా

ఈసారి 40 కోట్ల మందికి

పైగా భక్తులు వస్తారని

అధికారుల అంచనా

యూపీ ప్రభుత్వానికి రూ.

2 లక్షల కోట్ల వరకు

ఆదాయం వచ్చే అవకాశం

# కో అంటే కోట్లు

**తొలిరోజే రూ.300 కోట్ల పందేలు**
**గోదావరి సహా పలు జిల్లాల్లో కోడి పందేల జోరు**
**పందెం రాయుళ్ల హుషారు**
**కొందరికి బుల్లెట్ల కానుక**
**లక్షల సంఖ్యలో తరలివచ్చిన జనం**
**ఎటు చూసినా సంక్రాంతి 'సంస్కృతి'**
**పులివెందులకూ పాకిన పందేలు**



తెలుగు వారి అతి పెద్ద మూడు రోజుల పండుగ సంక్రాంతిలో తొలిరోజైన సోమవారం భోగి.. కోడి పందేలు, గుండాట, పేకాట, మందు, విందు, చిందులతో వైభోగంగా సాగిపోయింది. ఉమ్మడి గోదావరి జిల్లాలతోపాటు ఉమ్మడి గుంటూరు, క ృషా?జిల్లాల్లోనూ కోడి పందేలు జోరుగా సాగాయి. మూడు రోజుల పండుగలో తొలిరోజే సుమారు రూ.300 కోట్ల మేరకు పందెం రాయుళ్లు పందేలొడ్డడం గమనార్హం. గోదావరి జిల్లాల్లో వేసిన భారీ బరులను వీక్షించేందుకు లక్షల సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. పలు బరుల్లో పలువురు ప్రజాప్రతినిధులు సైతం సందడి చేశారు. కోడి పందేలను వీక్షించిన వారు కొందరైతే.. నేరుగా కోళ్లతో పందేలకు దిగిన వారు మరికొందరు! వెరసి భోగి వైభోగంగా జరిగిపోయింది!!

**పశ్చిమలో 100 కోట్లు!**

పశ్చిమగోదావరి జిల్లాలో రూ.కోట్లు చేతులు మారాయి. భీమవరం, ఉండి మండలాల్లో ఒక్కొక్క కోడి పందెం రూ.5 లక్షల వరకు వెళ్లింది. జిల్లా వ్యాప్తంగా భోగి పండుగ రోజే పందెం రాయుళ్లు రూ.100 కోట్ల వరకు పందేలు కాసినట్టు అంచనా. పెదఅమిరం, సీసలి, అయిభీమవరం, తాడేరు, కలగంపూడి, గొల్లవానితిప్ప, తాడేపల్లిగూడెంలో పెద్ద బరులను నిర్వహించారు. కలగంపూడిలో పోటీ పోటీగా బరులు ఏర్పాటు చేశారు. తాడేపల్లిగూడెంలో ముసుగు పందెం రూ.25 లక్షల వరకు పలికింది. ముసుగు పందెం అంటే ముందుగా కోళ్లను చూపించరు. పందెం ఖరారైన తర్వాత కోళ్లను బరిలోకి దింపుతారు. ఇక గుండాట, కోతముక్క ఆటలు జోరుగా సాగాయి. హాస్య నటుడు క ృష? భగవాన్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఊరూరా బరులు వెలిశాయి. పెద అమిరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులు సంప్రదాయ 'డింకీ పందేల'ను స్వయంగా ప్రారంభించారు.

**ఉమ్మడి తూర్పులో**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పందేల జాతర ఘనంగా జరిగింది. తొలిరోజు కోడిపందాలు, గుండాట, కోతాటతో కలిపి రూ.175 కోట్లకుపైగా వ్యాపారం సాగినట్టు సమాచారం. బరులు ఏర్పాటు చేసిన చోట టెంట్లు వేశారు. విందు, వినోదాల మధ్య వీక్షకులు కేరింతలు కొట్టారు. బరుల్లో పందెం కోళ్లు కాళ్లు దువ్వాయి. భారీ టెంట్లు, షామియానాలు, మైక్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, రన్నింగ్ కామెంటరీలు, పసందైన భోజనాలు పందెం రాయుళ్లను ఆకట్టుకున్నాయి. కోనసీమ జిల్లాలో 430 బరుల్లో పందేలు సాగాయి. కోడి పందేలు ఐ.పోలవరం మండలం మురమళ్లలో ఏకంగా రూ.5 కోట్లు దాటినట్టు తెలిసింది. కాకినాడ జిల్లాలో 410, తూర్పుగోదావరి జిల్లాలో 300 బరులు ఏర్పాటు చేశారు. రంపచోడవరం ఏజెన్సీలో సైతం పెద్దసంఖ్యలో కోడి పందాలు, గుండాటలు జరిగాయి. బరుల వద్దే మద్యం అమ్మకాల జోరు కొనసాగింది.

**పోలీసుల మాట ఇదీ!**

రాష్ట్రంలో కోడి పందేలు, రూ.లక్షల్లో పేకాట నిర్వహిస్తున్న విషయంపై పోలీసులకు సమాచారం అందినా మౌనం పాటించారు. దీనిని బట్టి వారిపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న విషయం స్పష్టమైందని పలువురు వ్యాఖ్యానించారు. అయితే.. గోదావరి జిల్లాల్లో 350 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసు వర్గాలు చెప్పాయి. 18 ప్రాంతాల్లో కోడి పందేల బరులు ధ్వంసం చేసినట్లు ఏలూరు రేంజ్ పోలీసులు చెబుతున్నారు. సోమవారం నాటికి 1800 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించి కోళ్ల పందేల వేదికలు ధ్వంసం చేసినట్లు ఏలూరు రేంజ్‌కు చెందిన ఒక పోలీసు అధికారి తెలిపారు






## తెలుగు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల ద ృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనసూర్తిగా కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేము అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. మంత్రి నారా లోకేశ్ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ .. సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే వేడుక భోగి. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నానన్నారు. శీతాకాలపు చల్లటి గాలులను చీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. భోగి మంటల్లో ఏ విధంగా పాతదనం కాలిపోయిందో .. మీ జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలని, మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నానని ట్వీట్ చేశాం

## వైద్యం పేరుతో దోపిడీ చేస్తున్న చిన్నపిల్లల వైద్యులు,



చిన్నపిల్లల వైద్యులమంటూ ప్రత్యేక బోర్డులు పెట్టి ఆసుపత్రిలు నిర్వహిస్తున్న చిన్నపిల్లల డాక్టర్లు కొత్త రోగాలు అవసరం లేని పరీక్షలతో వేలకు వేలు బిల్లులు వేస్తూ జోబులో నింపుకుంటున్నారటంలో సంశయం లేదు అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ చిన్నారుల ఏడుపు కేక వినిపిస్తే చాలు ఆసుపత్రులకు పరుగులు పెడుతారు, ఇదే ఆసరాగా చేసుకుని తల్లిదండ్రులకు కొత్తరకం జబ్బులు చూపిస్తూ అవసరంలేని పరీక్షల పేరుతో సీమంతను కొండంతగా చేసి తల్లిదండ్రుల జోబులకు చిల్లులు పెడుతున్నారు, ఇన్ని చేసిన ఏ ఒక్క దానికి బిల్లు ఉండదు, మేము చేసిన వైద్యానికి బిల్లు వైద్యశాలకు వచ్చే వారికి మీ ఇష్టం వచ్చిన తర్వాత మేము చెప్పిందే వినాలి చేయాలంటూ హుకుం జారీ చేస్తూ వైద్య వ్యాపారానికి తెర లేపుతున్నారు,చిన్నారుల తల్లిదండ్రులను భయపెడుతూ అమాయకులను చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్న చిన్నపిల్లల వైద్యుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది, కూర్చున్నా బిల్లే.. నిలుచున్నా బిల్లే.. చివరకు డాక్టర్ కోసం వేచి ఉన్న ఇంజక్షన్ వేసేందుకు గదిలోకి తీసుకెళ్లిన బిల్లే. బాటిల్ పెట్టేందుకు బెడ్ పై పడుకున్నా బిల్లే. వేస్తూ డబ్బులుతీసుకుంటున్నారు, కానీ దీనికి ఒరిజినల్ బిల్లు ఇవ్వరు ఇచ్చిన తెల్ల కాగితంపై కాకి లెక్కలు వేస్తూ ఇస్తున్నారు, ఇదేమని ప్రశ్నిస్తే డాక్టర్ నువ్వా..నేనా అంటూ చిన్నారుల తల్లిదండ్రులను బెదిరింపులు గురి చేస్తూ సందరాలే లేకపోలేదు, వైద్యం మాదే మందులు మావే మేము చెప్పిందే రేటు అంటూ చిన్నారుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారు, ఏమి చేసినా చేసేదేమీ లేక చిన్నారులపై తల్లిదండ్రులకు ఉన్న ప్రేమతో గత్యంతరం లేక అడిగినంత ఇస్తూ వెళున్నామనిఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంత ప్రజల వాపోతున్నారు, వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లిన చిన్నారుతల్లిదండ్రులకు కోర్స్అంటూవారినిఆసుపత్రుల చుట్టూ రోజులు తరబడి తిప్పుకుంటూ ముప్పు తిప్పలు పెడుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు, ఇంత జరుగుతున్నన్నా పర్యవేక్షించి అదుపు చేయాల్సిన సంబంధిత అధికారులు చర్యలు చేపట్టక పోవడానికి కారణం ముడుపుల మత్తులోమొలుగుతున్నారనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వైద్యం పేరుతో దోపిడీకి పాల్పడుతున్న చిన్నపిల్లల వైద్యుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,

# కిషన్‌రెడ్డి ఇంట సంక్రాంతి.. మోదీ, చిరు సందడి



**మెగాస్టార్‌కు ప్రధాని ప్రాధాన్యం**
**ఆద్యంతం చిరంజీవిని తనవెంటే తిప్పుకొన్న మోదీ**
**భోగి మంటలు వెలిగించి, సాంస్కృతిక కార్యక్రమాల వీక్షణ**

**న్యూఢిల్లీ,** ఢిల్లీలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధికార నివాసంలో సంక్రాంతి సంబురాలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. కార్యక్రమంలో సినీ నటుడు చిరంజీవి పాల్గొనడం విశేషమైతే, కార్యక్రమం ఆద్యంతం ఆయనకు మోదీ ప్రాధాన్యమివ్వడం మరీ విశేషం! భోగి సందర్భంగా సోమవారం సాయంత్రం తమ నివాసానికి వచ్చిన మోదీకి చిరంజీవితో కలిసి కిషన్‌రెడ్డి దంపతులు స్వాగతం పలికారు. లోపలికి అడుగుపెట్టిన మోదీ, తొలుత చిరంజీవితో కరచాలనం చేశారు. వేడుకల్లో భాగంగా భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, వేదికపైన జ్యోతి ప్రకాశనం, సాంస్క ృతిక కార్యక్రమాల వీక్షణ.. ఇలా ప్రతిదశలోనూ చిరంజీవిని మోదీ తనవెంట తిప్పుకొన్నారు. సంబురాల్లో భాగంగా మోదీ, మంత్రోచ్ఛారణల మధ్య భోగి మంటలను వెలిగించారు. గంగిరెద్దులకు అరటిపండ్లు తినిపించి, నూతన వస్త్రాలు కప్పారు. అనంతరం వేదికపైకి చేరుకున్న మోదీ, జ్యోతి వెలిగించి లాంఛనంగా సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ప్రధానితో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, చిరంజీవి, కిషన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వేదికపైకి చేరుకుని జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి, ప్రధానికిశ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అందజేశారు. అనంతరం ప్రముఖ గాయని సునీత తన పాటలతో అలరించారు. సంక్రాంతి సంప్రదాయాలను, తెలుగు సంస్క ృతిని ప్రతిబింబించేలా దీపికా రెడ్డి బ ృందం ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. సంక్రాంతి వేడుకల్లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అశ్విని వైష?వ్, మనోహర్‌లాల్ ఖట్టర్, గజేంద్ర సింగ్ షెకావత్, ధర్మేంద్ర ప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, బండి సంజయ్, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతి రాజు శ్రీనివాస వర్మతో పాటు హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ తెలంగాణ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, గోడం నగేశ్, రఘునందన్‌రావు, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కె.లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్, అరుణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. పీవీ సింధూ తన భర్తతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి వేడుకల్లో భాగంగా పవిత్రమైన భోగి రోజున ప్రధాని నరేంద్ర మోదీకి ఆతిథ్యం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సంక్రాంతి విశిష్టతను తెలియజేస్తూ జరిగిన వేడుకలో మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారని వెల్లడించారు.

కిషన్‌రెడ్డి ఇంట్లో అదుతే కార్యక్రమం: మోదీ

"దేశమంతటా ప్రజలు సంక్రాంతిని, పొంగల్‌ను ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. ఇది మన సంస్క ృతి, వ్యవసాయ సంప్రదాయాల్లో అంతరాగేమైన వేడుక" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రజలకు మంచి ఆరోగ్యం, ఆనందమయ జీవనం లభించాలని, రైతులకు సమ ృద్ధిగా పంటలు పండాలని ఆయన ఎక్స్ వేదికగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా తన మంత్రివర్గ సహచరుడు కిషన్‌రెడ్డి ఇంట్లో అదుతేమైన సాంస్క ృతిక కార్యక్రమాలను వీక్షించినట్లు మోదీ తెలిపారు

ఆకాశంలో ఉన్న రంగులు వాకిటవాలి సింగడైన వేళ, ఆడపడుచుల సందడికి ప్రక ృతి పులకించిన సమయాన చిన్నా, పెద్ద అంతా సంబురమే. కొత్త అల్లుళ్లరాక, కోడి పందేల సందడి. బసవన్నల సంచారం, హరిదాస లు కీర్తనలతో సరదాల సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. మూడు రోజుల ముచ్చటైన పండగలో సోమవారం భోగి వేడుకలను అంతా ఘనంగా జరుపుకున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభానికి ముందు రోజు కష్టాలు తొలగిపోయి, అన్నీ శుభాలు సంప్రాప్తించాలని కోరుతూ భోగి మంటలు వేశారు. ఈ మంటల్లో చెడును వదిలించుకోవడానికి పాత సామాగ్రిని దహనం చేయడం సంప్రదా యం. ఉమ్మడి జిల్లాలోని పట్టణాలు. పల్లెల్లో సోమవారం తెల్లవారు జామునుంచే వేడుకలు మొదలయ్యాయి. ఊరు, వాడల్లో భోగిమంటలు వేసి సంబురాలు జరుపుకున్నారు. అదేవిధంగా నేడు జరిగే సంబురాల సంక్రాంతికి అంతా సిద్ధమయ్యారు. రేపు కనుమకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులువేసి, ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను పసుపు, కుంకుమలు, పుష్పాలతో అలంకరించారు. ఇంటికి చేరిన ఆడపడుచులు, బంధువులు, ముగ్గులతో ఇంటి ప్రాంగణాలను తీర్చిదిద్దడంతో ప్రతీ ఇల్లూ కళకళలాడుతోంది.

**ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి** హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేశాం. రాష్ట్రంలో రైతులు పెద్ద మొత్తంలో పంట దిగుబడి సాధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కింది. రైతుభరోసా పూర్తిస్థాయిలో అమలు చేస్తాం. హుజూర్‌నగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా. రాష్ట్రంలోని జలాశయాల్లో నీరు సమ ృద్ధిగా ఉంది. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు.

**సౌభాగ్యాల సంక్రాంతి కావాలి: – కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి** నల్లగొండ టౌన్ : తెలుగువారందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు. సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, కుటుంబ సమేతంగా జరుపుకోవాలి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, సుపరిపాలన ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజలంతా స్వేచ్ఛా? సౌభాగ్యాలతో సంబురంగా సంక్రాంతిని జరుపుకోవాలి. ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమం, అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు సంపూర?ంగా ఉండాలని కోరుకుంటున్నా.




రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అదేవిధంగా 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు కొత్త పథకాలను అందించేందుకు అన్నిఏర్పాట్లను పూర్తిచేసింది. గడిచిన ఏడాది కాలంలో 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ అందజేస్తూ వచ్చింది. తాజాగా ఏకంగా నాలుగు ప్రజాప్రయోజనంగా ఉన్న పథకాలను అమలు చేయనుండటంతో ఉమ్మడి జిల్లా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**మూడు జిల్లాలో 42వేల ఇందిరమ్మ ఇళ్లు** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో మొదటి విడతలో 42వేల ఇల్లను మంజూరు చేయనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 12 నియోజకవర్గాలకు 42వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. దీంతో నిరుపేదలకు సొంతింటి కల నెరవేరనుంది. లబ్ధిదారులు 400చదరపు అడుగుల స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం సహాయం అందించనుంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను వేసి దరఖాస్తులను పరిశీలించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామపంచాయతీలకు నల్లగొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 చొప్పున ఉన్నాయి. 19 మునిసిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటికే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి ఆన్‌లైన్‌లో కూడా పొందుపర్చారు. మొదటి దశలో వీరందరికి ఇళ్లు మంజూరు కానుండటంతో నిర్మాణాలు కూడా మొదలు కానున్నాయి. ఈ నేపథ్యంలో అధికార యంతాంగ్రం అన్నిఏర్పాట్లను పూర్తిచేస్తుంది. మరో 50 వేలకు పైగా కొత్త రేషన్‌కార్డులు

కొత్త రేషన్‌కార్డులకు మోక్షం రానుంది. గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డులను ఇవ్వకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు వారికి అందని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటివరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.10.07 లక్షలకు ఆహారభద్రత కార్డులు ఉండగా యూనిట్ల విషయానికి వస్తే 29,82,694 ఉన్నాయి.

# హర హర మహాదేవ్

45 రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్ కోసం యూపీ ప్రభుత్వం ఏకంగా రూ.7,000 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ఇక ఈ భారీ ఈవెంట్ ద్వారా ఉత్తరప్రదేశ్ ఖజానాకు అంతే భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతోందని అంచనా. మహా కుంభమేళా ద్వారా యూపీ ప్రభుత్వానికి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయం

మహా కుంభమేళా 2025 ఉత్తరప్రదేశ్ కి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 40 కోట్ల మంది సందర్శకులు ఒక్కొక్కరు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే ఈ మెగా ఈవెంట్ ద్వారా రూ. 2 లక్షల కోట్ల వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆర్జించవచ్చని చెబుతున్నాయి. న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ట్రేడ్ వర్గాల అంచనాలను ఉటంకిస్తూ, ఒక వ్యక్తి సగటు వ్యయం రూ. 10,000 వరకు పెరగవచ్చని తెలిపింది. తద్వారా మొత్తం ఆదాయం రూ. 4 లక్షల కోట్లకు చేరుకోవచ్చని పేర్కొంది. ఇది ఆ రాష్ట్ర నామమాత్ర, వాస్తవ జీడీపీ రెండింటినీ 1 శాతానికి పైగా పెంచుతుందని అంచనా వేసింది. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ... 2019లో జరిగిన ప్రయాగ్‌రాజ్ అర్ధ కుంభమేళా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని అందించిందని అన్నారు. ఆ ఈవెంట్‌ను దాదాపు 24 కోట్ల మంది భక్తులు సందర్శించినట్లు తెలిపారు. ఇక ఈ ఏడాది మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు వస్తారని, రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు ఆయన ఇటీవల ఒక న్యూస్ ఛానెల్‌తో అన్నారు.




# హంపిలో శ్రీనరహరితీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు.





మంత్రాలయం ప్రతినిధి జనవరి23పల్లె వెలుగు సోమవారం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు నరహరి తీర్థుల బృందావనానికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి విశిష్ట పూజలు నిర్వహించారు. పుణ్యక్షేత్రమైన హంపి శ్రీ నరహరి తీర్థబృందావన సన్నిధానాన్ని సందర్శించారు.

ఆయన శ్రీ నరహరి తీర్థ బృందావనానికి సంప్రోక్షణ, కుంభాభిషేక క్రతువులు నిర్వహించారు. అనంతరం దివ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. తర్వాత నరహరితీర్థుల బృందావన సన్నిధిలో శ్రీ బ్రహ్మకరార్చిత మూల రామదేవర పూజా కార్యక్రమాలను పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు నిర్వహించారు.అనంతరం బృందావనానికి మహామంగళ హారతి సమర్పించారు.

ఈమహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని

శ్రీ స్వామివారి ఆశీస్సులు పొంది పీఠాధిపతుల ఆశీస్సులతో పాటు ఫలమంత్రాక్షితలు అందుకొన్నారు. కార్యక్రమంలో శ్రీమఠం పండితులు, పురోహితులు పాల్గొన్నారు.

# హోరాహోరి గా జరిగిన దివ్య బాలయేసు దేవాలయం లో కబడ్డీ పోటీలు




నంద్యాల ప్రతినిధి. జనవరి 13. పల్లె వెలుగు ):గడివేముల మండలం లోని మంచాలకట్ట గ్రామంలోని దివ్య బాలయేసు దేవాలయం దేవాలయం నందు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. ఈ జిల్లా స్థాయి పోటీలలో సుమారు 50 జట్టు లు పైగా వచ్చి కబడ్డీ ఆటలో తలపడ్డారు. భోజన సదుపాయాలతో, ఫస్ట్ ఎయిడ్ వంటి సదుపాయ లు కల్పించి ఫాదర్ తోట జోసెఫ్ గారు దివ్య బాల యేసు పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉత్సాహాన్ని ఇచ్చారు.వీరిలో మొదటి విజేత గోనెగండ్ల జట్టు, రెండవ విజేత నూతనపల్లి, మూడవ విజేత పంచాలింగాల, నాల్గవ విజేత శివనంది, అయిదవ విజేత మంచాలకట్ట, ఆరవ విజేత గడివేముల జట్టులు బహుమతులు గెలుచుకొని విజేతలు గా నిలిచారు.

వీరికి బహుమతులు అందచేసిన టువంటి వారు నంద్యాల డీన్ ఫాథర్ మరెడ్డి, విచారణ గురువులు ఫాదర్ జోసెఫ్, కల్లూరు విచారణ గురువులు ఫాదర్ లహస్రయి, జీవ సుధ పాస్ట్రాల్ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు గార్లు గ్రామ పెద్దలు, సంఘపెద్దలు, ఆర్గనైజేర్లు, అంపైర్లు పాల్గొని జిల్లాస్తాయి పోటీలను ఏ వివాదనికి దారి తీయకుండా జరపడం విశేషమని గ్రామస్థులు తెలపడం జరిగింది. అలాగే మంచాలకట్ట గ్రామంలోని దివ్య బాలయేసు పండగను గ్రామస్తులు,బంధువులు ఎంతో ఉత్సాహంగ, పండుగ వాతావర?న్ని ప్రార్ధనలతో భక్తి శ్రద్దలతో ఎంతో ఆనందదాయకంగా జరిపారు. ఈ పండుగ కార్యా క్రమం లో భాగంగా మహా గణ శ్రీ శ్రీ గోరంట్ల జ్వానేష్ ముఖ్య అతిథి గా పాల్గొని గ్రామ లోని దివ్య బాలయేసు పండుగ ను పురస్కరించుకొని పూజలు, ప్రార్ధన లు తో అధ్యాత్మికంగా విశ్వాసులు కు ఇలాంటివి ఎన్నో జరపుకోవాలని భక్తి శ్రద్దలతో ఏదగాలని ఆశీర్వదించారు.



## స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సీనియర్ జర్నలిస్ట్ కు సన్మానం



నంద్యాల ప్రతినిధి. జనవరి 13 .పల్లె వెలుగు :నంద్యాల జిల్లా గడివేముల మండలం కొరటమద్ది గ్రామంలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో పూర్వవిద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు డాక్టర్ డి. సుశీలమ్మ,డాక్టర్ వి. వి. నారాయణ రెడ్డి, శిరుపా వెంకటరెడ్డి, ఇ. తిరుపంరెడ్డి, కె. మనోహర్, డి. మనోహర్, వై.రామక ృష?రెడ్డి,వై. వాసు దేవరెడ్డిలతో పాటు ప్రోగ్రాం ఆర్గనైజేర్లు డి.వెంకటేశ్వర్లు,కె. సత్యం, బి. సందీప్, పి. నవీన్ పాల్గొని ఈ కార్యక్రమానికి కో ఆర్డినేషన్ చేసి సహకరించి నందుకు,

స్వామివివేకానంద జయంతి జాతియయువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ అసోషియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ అసోషియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు దేవేందరెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా సన్మాన గ్రహీత దేవేందరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మెళన కార్యక్రమం ద్వారా 7పదుల వయసున్న వారందరూ కలిసి,పలుకరించుకొని సన్మానించు కోవడం మంచి సాంప్రదాయం అన్నారు. ఒకరినొకరు ఆప్యాయతగా పలుకరించుకొని, కౌగిలించుకోవడంతో కొంత మంది అప్తమిత్రులు కంట తడిపెట్టుకున్నారు.కొడుకు ముందు తండ్రిని సన్మాణించడం,తండ్రి ముందు కొడుకును సన్మాణించడంతో అందరూ ఆచ్చర్య చకితులయ్యారు.ఇలాంటి కార్యక్రమం రెండేళ్లకు ఒకసారైనా జరుపాలని గ్రామస్తులు కోరారు.

## ఉర్దూ భాష అభివృద్ధి కి తమ వంతు సహకారం

## -డా. ఎస్. ఎమ్. డి. నౌమాన్

నంద్యాల ప్రతినిధి. జనవరి 13 పల్లె వెలుగు ఉర్దూ భాష అభివ ృద్ధి కి తమ వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామని డా. ఎస్. ఎమ్. డి. నౌమాన్ అన్నారు. వారు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే రచనలు, ఉర్దూ లోకం లో నంద్యాల పట్టణ పూర్వీకుల ను ప్రస్తుత తరానికి పరిచయం చేస్తున్న అబ్దుల్ అజీజ్ క ృషి ని అభినందించారు.ఉర్దూ భాష అభివ ృద్ధి కి తమ వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 2017,నుండి 2019 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఉర్దూ అకాడమీ చైర్మన్ గా డా. ఎస్. ఎమ్. డి. నౌమాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పలు ఉర్దూ కార్యక్రమాల ను పుస్తక రూపం ఇచ్చేందుకు క ృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ప్రముఖ ఉర్దూ రచయిత డా. అంజద్, విజ్ఞాన సూచిక సంపాదకులు డా. ఎమ్. జైనుల్ ఆబిదిన్, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు ఫజ్లూర్ రహమాన్, ఇబ్రహీం, రసూల్, షమీమ్ బాను,హీల్డా, కార్వాన ఉర్దూ నాయకులు మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ ఇస్మాయల్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ వరుస ఆత్మహత్యల పై మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ సూచనలు

నంద్యాల రూరల్, జనవరి 13 పల్లె వెలుగు 1. పోలీసు ట్రైనింగ్ లో ఏదో తీవ్రమైన లోపం ఉంది. అవుట్ డోర్ ను కొంత కఠినతరం చేయండి. ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా ఉండేట్లు తయారు చేయండి. కొంతమందికి ఇంకా సెల్యూట్ చేయడం కూడా సరిగా రావడం లేదు.

2. పోలీసు కుటుంబాలకు ఉచిత కౌన్సెలర్ సౌకర్యం కల్పించండి. సఖీ సెంటర్లు మన కుటుంబాలకు కూడా అవసరం.

3. తరచుగా పండుగలు, బందోబస్తుల తరువాత పోలీసు కుటుంబాలతో బఢాఖానా(గెట్ టు గెదర్)లు నిర్వహించండి. మీరు కుటుంబంతో అటెండ్ కాకుండా వాటిని నామ్ కే వాస్తే గా పెడితే.. కింది ఆఫీసర్లు కేవలం షామియానా బిల్లులు పట్టుకొస్తరు. వాటిని మరో పరేడ్ లాగా మారుస్తారు.

4. చిన్న చిన్న తప్పులకు ఛార్జ్ మెమోలు, సస్పెన్షన్ లతో ఇబ్బంది పెట్టకండి. దయచేసి కౌన్సిలింగ్ ఇవ్వండి.

5. బెట్టింగ్, లోన్లు, మద్యం, అక్రమ చాటింగ్ కు బానిసలైన ఉద్యోగుల కోసం జిల్లాలో/బెటాలియన్లలో 'డీ అడిక్షన్ సెంటర్లను' ఓపెన్ చేయండి.

6. బహుశా ఆదర్శంగా బతుకుతున్న కుటుంబాలకు గుడ్ సర్వీసు ఎంట్రీ, కమెండేషన్ లెటర్, బెస్ట్ ఫ్యామిలీ ఆఫ్ ద వీక్, మెడల్స్ ఇవ్వవచ్చేమో ఆలోచించండి.

7. ప్రతి పోలీస్ స్టేషన్ లో క్రీడలకు వెసులుబాటు కల్పించండి. ఇది చాలా ముఖ్యం.

8. ఆరోగ్య భద్రతకు సంబంధించిన బిల్స్ రెగ్యులర్ గా వచ్చేట్లు చూడండి.

9. సరెండర్ లీవులు, టీఏలు రెగ్యులర్ గా చెల్లించండి.

10. పోలీసు ఫైనాన్స్ కార్పోరేషన్ లేదా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చెస్తే ఈజీ లోన్ల బారిన పడరు, ఆలోచించండి.

11. పోలీస్ వారికి జీతాలను పెంచి అవినీతికి అవకాశం లేకుండా చూడండి.

12. ఖచ్చితత్వంగా పనిచేసే అధికారులను గుర్తించి వారికి తగిన పోస్టింగ్ ఇవ్వండి.

# అర్చక మహాశయులకు నమస్కారాలు..




సిరివెళ్ల. పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య రాష్ట్ర మహాసభ ఈనెల 19వ తారీకు ఆదివారం రోజున నంద్యాలలో ఘనంగా నిర్వహించుటకు రాష్ట్ర పెద్దలు నిర?యించారు. ఈ మహా సభలో అర్చకుల యొక్క సమస్యల పైన కూలంకషంగా చర్చించడం జరుగుతుంది. ముఖ్యంగా ఇప్పటివరకు అర్చకుల కొరకు అర్చక సమాఖ్య ద్వారా అర్చకులకు చేసిన సేవలు మరియు ముందు ముందు ఇంకా ఏమి చేయాలి అని ఈ సమావేశంలో నిర?యించబడతాయి. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల,అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అర్చకులు తరలి రావాలి.

ప్రతి జిల్లా నుంచి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొనాలి అని కోరుచున్నాము.

ఈ సభ ఉదయం 10గంటలకు ప్రారంభం అవుతుంది. ముఖ్య అతిథులుగా చాల మంది పెద్దలు ఈ మహాసభ లో పాల్గొంటారు.

త్వరలో ఎవరెవరు పాల్గొనబోయేది మీకు తెలియ జేస్తాము. అందరూ కూడా భారీ ఎత్తున ఈ సభకు తరలివచ్చి విజయవతం చేయవలసిందిగా తెలియజేస్తున్నాము.

**ఇట్లు...**

ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మ రాల నరసింహయ్య (సెల్ నెంబర్. 9441579342)

ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాడు శ్రీనివాసాచార్యులు

(9963365179)

నంద్యాల జిల్లా అర్చక సమాఖ్య నాయకులు మదన గోపాల్ (9618477204)

కర్నూలు జిల్లా అర్చక సమాఖ్య నాయకులు మంత్రాలయం సూర్యనారాయణ చార్యులు

(7013150392)

కర్నూలు జిల్లా అర్చక సమాఖ్య ప్రతినిధి చిట్యాల బసవ రాజు (9849787130)

వీరశైవ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఎల్. బి. శాస్త్రి

భోగోలు అనంతయ్య,

వేణుగోపాల చార్యులు,

కడప జిల్లా విజయ బట్టు,

అనంతపురం జిల్లా బసవరాజు, అనంతపురం జిల్లా వడుగూ రు శర్మ,

అనంతపురం జిల్లా భీమప్ప,హనుమంత రాయుడు మరియు రాయలసీమ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు

# ఊరూర సంక్రాంతి సంబరాలు



కొత్తపల్లి: జనవరి 13 పల్లె వెలుగు మండలంలోని అన్ని గ్రామాలలో ఊరూర సోమవారం నుంచి సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. యువతులు, మహిళలు ప్రాతఃకాలం నుంచి పుణ్యస్నానాలు చేసుకొని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ల ముంగిట రంగవల్లులు వేసుకొన్నారు. సంక్రాంతి వేడుకల్లో మొదటి రోజు భోగి కావడంతో గ్రామాలలో వేకుజామున్నే భోగిమంటలు వేసి భోగభాగ్యాలు ప్రసాధించాలని కోరుకున్నారు. గ్రామాలలోని ఆలయాలకు వెల్లి ప్రత్యేక పూజలు చేసుకున్నారు

# ఘనంగ ధనుర్ మాస పూజాలు



నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు ):నంద్యాల, సంజీవనగర్, కోదండ రామాలయం లో వెలసిన ధనుర్ మాస చివరి రోజు సందర్బంగా తిరుప్పావై పరిసమాప్తి మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికీ శ్రీదేవి, భూదేవి సమేతముగా శ్రీ గోదా రంగనాధ స్వామి కల్యాణ మహోత్సవం సోమవారం ఉదయం 9.30 గంటలకు డాక్టర్ దివి హయాగ్రీవాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగినది. భక్తులు కొంతమంది స్వచ్చందంగా తమ నాట్య ప్రదర్శనలు స్వామి ముందు



ప్రదర్శించారు..

అలాగే శ్రీ దీవి హయగ్రీవచార్యులు ని పాలకవర్గం ఘనంగా సన్మానించారు..

ప్రదర్శనలు చేసిన చిన్నారులకు జ్ఞాపికలు బహూకరించారు..ఈ కార్యక్రమంనకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ భగవత్ సేవా సమాజ్ కమిటీ సభ్యులు భక్తులు అందరికి కల్యాణ అనంతరం ప్రసాద వితరణ గావించారు. కల్యాణ దాతలుగా

వంకదార మధుసూదన్ రావు దంపతులు,



మరియు వెన్నపూస సురేష్ రెడ్డి దంపతులు సహకరించారు. 14-01-25 మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లకు రథోత్సవం శోభయాత్ర గా... నంద్యాల సంజీవ నగర్ కోదండ రామాలయం నుండి బయలుదేరి శ్రీనివాస నగర్ సెంటర్ మీదుగా కల్పనా సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు వెళ్లి... తిరిగి సంజీవనర్ రామాలయం చేరుతుంది... కావున భగవత్ భక్తులు అందరు రధయాత్ర లో పాల్గొని స్వామి వారి క ృపకు పాత్రులు కాగలరు అని కోరుచున్నాము.





## ప్రాచీన సంగమేశ్వర ఆలయ శిఖరానికి ప్రత్యేక పూజలు

### -ఎగువ పుష్కరఘాట్లోని ఉమామహేశ్వరాలయంలో శివస్వాముల పూజలు





కొత్తపల్లి : జనవరి 13 పల్లె వెలుగు శ్రీశైలం జలాశయంలో రోజురోజుకి నీటి మట్టం తగ్గుతుంది. దీంతో జలాశయం నీటిమట్టం 885 అడుగుల నుంచి 857 అడుగులకు చేరుకుంది. దీంతో క ృషా? జలాల నుంచి ప్రాచీన సంగమేశ్వర ఆలయ శిఖరం పూర్తిగా బయటపడింది. ముక్కోటీ సోమవారం ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ ఆలయ శిఖరానికి క ృషా?జలాలతో అభిషేకం. పాలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు చేశారు ఉమామహేశ్వరాలయంలో శివస్వాముల విశేష పూజలు

ముక్కోటి సోమవారం పౌర?మి శివుడి జన్మ నక్షత్రం అవ్వడంతో సంగమేశ్వరంలోని ఎగువ పుష్కరఘాట్లోని ఉమామహేశ్వరాలయంలో శివస్వాములు లలితాదేవి అమ్మవారికి, శివలింగానికి విశేషపూజలు చేసుకొన్నారు. స్వామివారి సన్నిధిలో మండల శివదీక్ష తీసుకొని పూజలు చేసుకొన్నారు. శివలింగానికి క ృషా?జలాలతో అభిషేకం, పుష్పార్చన వంటి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారి సన్నిధిలో శివజపము పాటించారు.



## కళా సంస్కృతిని పట్టణాలలో ప్రోత్సహించిందు కే ముగ్గుల పోటీలు





### -సిపిఐ శతజయంతి ఉత్సవాల సందరరేగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు ):సంక్రాంతి పండుగ సందరరేగా కళా సంస్క ృతుని గ్రామాల నుండి పట్టణాలలో ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లో కేశవరెడ్డి పబ్లిక్ స్కూల్ ఆవరణలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందరరేగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి అధ్యక్షతన ముగ్గులు పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెరవాటి హాస్పిటల్ ప్రముఖ గైనకాలస్టు. డాక్టర్.అరుణ కుమారి ,దిశ. సబ్ ఇన్స్పెక్టర్. జయరాం,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్.మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హాలీమా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. జి.సోమన్న. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు. జి హరినాథ్. ఏఐటియుసి పట్టణ కార్యదర్శి. డి శ్రీనివాసులు. పట్టణ అధ్యక్షుడు భూముని శ్రీనివాసులు. మహిళా సమాఖ్య జిల్లా జిల్లా నాయకురాలు షమీం బేగం పాల్గొన్నారు.ఈ సందరరేగాపై నాయకులు మాట్లాడుతూ.సంక్రాంతి పండగ వచ్చిందంటే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఒకవైపు రంగు రంగుల ముగ్గులు, అరిసెలు వంటి పిండి వంటకాలు,హరిదాసు కీర్తనలతో తెలుగు లోగిళ్ళు సందడిగాఉంటాయని .ధాన్యాల తో ఇళ్ళు కళ కళ లాడుతుంటాయి.మరోవైపు కోడి పందాల హోరు,పేకాట శిబిరాల జోరు కూడా సాగుతోంది. కోడి పందేలని నియంత్రణ చేయడానికి పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, పందేల నిర్వహణలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండడంతో వాటిని ఆపలేకపోతున్నారని .పందేల ముసుగులో కోట్లాది రూపాయలు చేతులు మారి మధ్య పేద తరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతుంటాయని ఇటువంటి సమయంలో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రత్యామ్నాయ సంస్క ృతిని పెంచాడానికి క ృషి చేయాల్సిన అవసరంఎంతైనా ఉందని అన్నారు.నంద్యాల జిల్లాకు ప్రత్యేక చరిత్ర, సంస్క ృతి ఉన్నాయని.వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అయితే కాలక్రమేణా కొందరు పర్యావరణ ప్రేమికులు పండుగలని పర్యావరణ హితంగా జరిగేల ఇంకోవైపు యువతలో అత్యధిక మంది మద్య పానం,ధూమపానం,మాదక ద్రవ్యాల వినియోగం వంటి వాటికి అలవాటు పడి చెడు మార్గంలోపయనిస్తున్నారని ప్రజల మధ్య మానవ సంబంధాలు మెరుగౌవ్వాలంటే కచ్చితంగా వేడుకలు, పండుగలు అవసరమే.అయితే ఇవి విక ృత చేష్టలకు వేదిక లుగా గాకుండా యువకుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే విధంగా ఉండాలి.

అప్పుడే వివిధ వేడుకలకు సార్ధకత ఉంటుందని పై నాయకులు తెలిపారు అనంతరం.ముగ్గుల పోటీలలో ప్రధమ బహుమతి విజేతకు ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ అరుణకుమారి అందజేయగా రెండవ బహుమతి విజేతకు దిశ సబ్ ఇన్స్పెక్టర్ జయరాం బహుమతి అందజేయడం జరిగిందని ,మూడో బహుమతి విజేతకు ఆలీమా బహుమతి అందజేయడం జరిగింది అని మిగతా పోటీల్లో పాల్గొన్న వారికి కన్సెలెక్షన్ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు. పిక్కిలి శ్రీనివాసులు. పదుల సంఖ్యలో మహిళలుముగ్గులకు పోటీలలో పాల్గొని విజయవంతం చేశారని పై నాయకులు తెలిపారు





## సెయింట్ యాన్స్ మనో వికాస కేంద్రంలో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం

### -అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి



నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు :అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని సోమవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోపవరం సమీపంలోని సెయింట్ యాన్స్ మనోవికాస కేంద్రంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ యువజన సభ్యుడు భవనాసి సాయి హితేష్ పుట్టినరోజు సందరరేగా, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు నిత్యావసర కిట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. రవిక ృష?, లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, లయన్స్ క్లబ్ యువజన సభ్యులు డాక్టర్ భవనాసి శశాంక్, భవనాసి సాయి శ్రీ హిత్, సెయింట్ యాన్స్ మనోవికాస కేంద్ర స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్రాన్సిస్ కళ్యాణి పాల్గొన్నారు.









# సందేశాత్మకమైన ముగ్గును వేసిన జనసేన వీర మహిళ

**నందికొట్కూరు. జనవరి 13 . పల్లె వెలుగు** ):నందికొట్కూరు సాయిబాబా పేటకు చెందిన అనుష అనే జనసేన వీర మహిళ ఆమె ఇంటి ముందు సందేశాత్మకమైన ముగ్గును వేశారు.భోగి పండుగను పురస్కరించుకొని జనసేన జెండా తో పాటు సోషల్ మీడియా బోమ్మలతో ముగ్గును వేశారు.యువత సోషల్ మీడియాకు బానిస కాకూడదంటూ డోంట్ అడిట్ అంటు,వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లల్లో వచ్చే లింకులను ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని ముగ్గుతో సందేశమిచ్చారు.సందేశాత్మక ముగ్గు వేయడంతో మహిళను కాలనీ వాసులు అభినందించారు.






## నాట్యగురువులు డా.పల్లెంశెట్టి సురేష్ కు ఘన సన్మానం




**నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు** ప్రొద్దుటూరులో జరిగిన రాయలసీమ సంగీత న ృత్యోత్సవాలలో ప్రముఖ నంద్యాల నాట్యగురువులు డా.పల్లెంశెట్టి సురేష్ ని శ్రీ నటరాజ కళాక్షేత్రం వ్యవస్థాపకులు పటాన్ మొహిదీన్ ఖాన్ సత్కరించారు .శ్రీ సాయి నాట్యాంజలి కూచిపూడి కళాక్షేత్రం నాట్యగురువు సురేష్ తమ విద్యార్థులతో న ృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగ సురేష్ ని రాయలసీమ న ృత్యరత్న పురస్కారాన్ని ప్రముఖ నాట్య గురువులు కలిసి సన్మానించారు .

## పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములం అవుదాం



**కొత్తపల్లి : జనవరి 13 పల్లె వెలుగు** చదివిన పాఠశాల అభివ ృద్ధి. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రత్యేక క ృషి చేస్తామని పాఠశాల పూర్వపు విద్యార్థుల సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ మన్సూర్ భాష, ప్రధాన కార్యదర్శి రామక ృష?, కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్ కుమార్లు అన్నారు. మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థుల సేవా సమితి కమిటీని పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు ఎన్నిక నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సేవా సమితి కమిటీ అధ్యక్షులుగా ఆత్మకూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్సూర్ భాష, ఉపాధ్యక్షులుగా పుల్యాల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామక ృష?, కార్యదర్శిగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్ కుమార్, ట్రెజరర్ వెంకటరమణ, గౌరవ సలహాదారునిగా వెంకటస్వామిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరితోపాటు 23 మంది సభ్యులతోకూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివ ృద్ధి కోసం ప్రత్యేక క ృషి చేస్తామన్నారు. పాఠశాల అభివ ృద్ధి కోసం కావలసిన సౌకర్యాలపై ముందుగా ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో పాఠశాల అభివ ృద్ధి కోసం చర్చించిన సమస్యలను పరిష్కరించే దిశగా పూర్వ విద్యార్థుల కమిటీ పని చేస్తుందన్నారు. పాఠశాల అభివ ృద్ధి కోసం, కావాల్సిన వనరుల కోసం ప్రత్యేకంగా దాతల సహకారంతో అన్ని విధాల క ృషి చేస్తామన్నారు. అలాగే పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల సౌకర్యాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. తాము చదివిన పాఠశాలను అన్ని విధాల అభివ ృద్ధి చేయడమే పూర్వ విద్యార్థుల కమిటీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెరిగిన కరెంటు చార్జీలను ఉపసంహరించుకోకుంటే కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి షాక్ తప్పదు








### -కరెంట్ బిల్లుల దగ్ధం లో సిపిఎం నేతల హెచ్చరిక

**నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు** ):నంద్యాల పట్టణంలోని భోగి పండుగ సందర్భంగా బర్మశాల,వెంకటాచలం కాలనీ యువకులతో కలిసి చామకాలువ వైఎస్ఆర్ జంక్షన్ లో అదేవిధంగా బయటి పేట, ఆత్మకూరు బస్టాండ్, వైఎస్ఆర్ నగర్, గాంధీ చౌక్ సెంటర్లో, రైతు నగరంలో పెంచిన కరెంటు చార్జీలను ఉపసంహరించుకోవాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి కరెంటు చార్జీల భారాన్ని ప్రజల పైన వేయరాదని, భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా నాయకులు పుల్ల నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే. మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం పట్టణ కమిటీ సభ్యులు మౌలాలీలతో పాటు కార్యకర్తలు ఆయా సెంటర్లలో పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో కరెంటు చార్జీల భారాన్ని ప్రజల పైన వేశారని కపట మాటలు చెప్తున్నా టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి ప్రజలనుండి రాబోయే కాలంలో కరెంటు షాక్ తప్పదని హెచ్చరించారు. ముఖ్యంగా ఆదాని సంస్థ సేకి నుండి చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను పూర్తిగా ఉపసంబరించుకోవాలని, ఇప్పటికే 2024-25 కరెంటు చార్జీల భారాన్ని వేశారని వాటిని ప్రభుత్వమే భరించాలని ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు పెరుగుతున్న ధరల భారాన్ని ప్రజలు ఇప్పటికే అనుభవించలేక ఇబ్బందులు పడుతున్నారని, మళ్లీ కరెంట్ చార్జీల భారం వేయడం వలన తినాలన్నా కొనగలిగే తినగలిగే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. కరెంట్ చార్జీల భారం పెరగడం వలన అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు, సరుకుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని అన్నారు.

గతంలో టిడిపి బాదుడే బాధుడు అంటూ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టి నేడు అదే పద్ధతిని పాటించడం సరైనది కాదని, వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పినారని మళ్ళీ రాబోయే కాలంలో ఇదే పద్ధతిని అనుసరిస్తున్న టిడిపి ప్రభుత్వానికి ప్రజల నుండి కోలుకోలేని కరెంట్ షాక్ దెబ్బ పడుతుందని పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం పెరిగిన ట్రూ అప్ చార్జీలను, సర్చార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ను తమిళనాడు ప్రభుత్వం మాదిరి పూర్తిగా రద్దు చేయాలని గత ప్రభుత్వ హాయంలో అవినీతికి పాల్పడిన నాయకుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## టీడీపీ నాయకులు చాంద్ బాషా అంతిమయాత్రలో పాల్గొన్న భూమా విఖ్యాత్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 13, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ జడ్పిటిసి సుద్దపల్లె చాంద్ బాషా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందిన విషయం విధితమే, సోమవారం కోట కందుకూరు గ్రామంలో చాంద్ బాషా పార్తివ దేహానికి ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. తదుపరి అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భూమా కుటుంబం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## హెూరా హెూరీగాఎడ్లబండలాగుడు పోటీలను ప్రారంభించిన. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా జనవరి 13 పల్లె వెలుగు** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో సోమవారం సంక్రాంతి పండగ సందర్భంగా బండ లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్ల అని ఇప్పుడు ఎడ్ల పెంపకము తగ్గుతున్న రోజుల్లో మరలా వాటిని గుర్తు చేసేలా ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రైతులకు గుర్తు చేసేలా సంతోషకరమైన వాతావరణంలో ప్రజలు పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. చూడడానికి చాలా ఆనందంగా ఉంది అన్నారు. ప్రతి సంక్రాంతి అందరూ ఇలానే జరుపుకోవాలి. ఈ పోటీలను తిలకించేందుకు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సి గిరీశ్వర్ రెడ్డి, దొరబాబు రెడ్డి ,వెంకటేశ్వర్లు,



శ్రీరాములు, మండల కన్వీనర్ వెంకటేశ్వర్ల యాదవ్ ,గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు,తర్తూర్ రమణారెడ్డి, పోతులపాడు రవికాంత్, రవికుమార్, సుధాకర్, సంపత్, వేణుగోపాల్ రెడ్డి, గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు

**ప్రస్తుతం నారావారిపల్లెలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఫోన్**

**నేడు తన నివాసం వద్ద అర్జీలు స్వీకరించిన సీఎం**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి సంబరాల కోసం స్వగ్రామం నారావారిపల్లెలో ఉన్న చంద్రబాబు ఇవాళ గవర్నర్ కు ఫోన్ చేశారు. విషెస్ తెలియజేయడంతో పాటు పలు అంశాలపై మాట్లాడారు.

కాగా, నారావారిపల్లెలో నేడు చంద్రబాబు బిజీబిజీగా గడిపారు. పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు



# క్రీడలతోనే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు.



## రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేస్తామం

## - రాముల వారి దేవాలయం నిర్మాణం చేపడతాం

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూర్ జనవరి 13 పల్లె వెలుగు** క్రీడలతోనే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాములవారి దేవాలయం స్థలం నందు ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నంద్యాల పార్లమెంటు తెదేపా ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న రాములవారి దేవాలయ నిర్మాణం చేపడతామని అంతేకాక క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని జిల్లా , రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తయారు చేస్తామన్నారు. అనంతరం బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాల్ మాట్లాడుతూ క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా



స్వీకరించాలన్నారు. అదేవిదంగా అల్లంపూర్ రవీందర్ నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం క్రీడా నిర్వాహకులు నవీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నాగ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ షేక్ సయ్యద్ భాష, టిడిపి నాయకులు మాండ్ర పురుషోత్తం రెడ్డి, సున్నం పల్లె శీను, గొల్ల చిన్న తిరుపతయ్య, రామలింగం నాయుడు, దేవా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు పెంపుదల లేదంటూనే ప్రజలపై భారాలు, వ్యతిరేకంగా విద్యుత్ బిల్లులు దగ్ధం-సిపిఎం.



**బేతంచెర్ల జనవరి 13 పల్లె వెలుగు**

2025-26 సంవత్సరంలో భారాలు లేవంటూనే,సర్దుబాటు చార్జీల ద్వారా, వేలాదికోట్ల రూపాయలు భారం వేసిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సిఐటియు సీనియర్ నాయకులు వై ఎల్లయ్య తెలిపారు. భోగి సందర్భంగా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా, స్థానిక బేతంచెర్ల పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ,కోటపేట,హనుమాన్ నగర్, సంజీవ్ నగర్, మండలంలోని సిమెంట్ నగర్, గొర్లగుట్ట, ఆర్ఎస్ రంగాపురం గ్రామాలలో,వార్డులలో భోగిమంటల్లో, విద్యుత్ బిల్లుల దగ్ధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా స్థానిక పాత బస్టాండ్ నందు సిపిఎం పార్టీ, సిఐటియుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని పెద్దలకు 1750 కోట్ల రూపాయలు ముడుపులిచ్చి, అధిక రేట్లకు 20 సంవత్సరాలు సోలార్ విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాలు అక్రమమని వారు అన్నారు. అవినీతిమయమని అమెరికా కోర్టులో సాక్షాదారులతో కేసులు నమోదైన కూటమి ప్రభుత్వం ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా కొనసాగించడం



సిగ్గుచేటనే వారన్నారు. తక్షణమే విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలు ఉపసంహరించుకోవాలని, ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం సిపిఎం,



**ఆత్మకూరు జనవరి 13 పల్లె వెలుగు**

రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీల భా

రాన్ని ప్రజలపై వేసిందని ఈబారాలపెరుగుదలను నిరసిస్తూ సిపిఎం పార్టీ పట్టణకమిటీఆధ్వర్యంలో పట్టణంలోని గరీబ్ నగర్, ఏకలవ్య నగర్, అర్బన్ కాలనీ,వీరభద్ర ఏరియా, గౌడ్ సెంటర్ నంద్యాల టర్నింగ్ గొల్లపేట తదితర ఏరియాలలో విద్యుత్ బిల్లులను దహనం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్ ఏ సురేంద్ర షేక్ ఇస్మాయిల్ జి నాగేశ్వరరావు , క ృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు బైరాపురం మహబూబ్ బాషా లు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన పేరుతో కోట్ల రూపాయల విద్యుత్తు చార్జీలను పెంచిందన్నారు, వచ్చే మార్చి నుండి మరో 14 వేల కోట్ల రూపాయల భారము వేయడానికి సిద్ధమవుతుందని విమర్శించారు, విద్యుత్ బారాలకు గత ప్రభుత్వం కారణమైతే ఎందుకు సె కి ఒప్పందం రద్దు చేయడం లేదని ప్రశ్నించారు, ఒకవైపు సంక్షేమ పథకాలు కుదించి మరోవైపు భారాలు వేయడం పై ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందన్నారు, ఆదా నీ కంపెనీ లాభాల కోసం ప్రజలను బలిపెట్టే విధానాలు ఉపసంహరించుకోవాలని అన్నారు, గత సార్వత్రిక ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని నాణ్యమైన విద్యుత్తును సరపర చేస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికల హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచుతుందన్నారు, గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి నారా లోకేష్ ప్రజలకు పిలుపు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లు



అమలు చేస్తున్నారని విమర్శించారు, కరెంటు చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని వారు హెచ్చరించారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మంజుల మీనాక్షమ్మ వీరన్న భాస్కర్ శిలాద్ రమణ , దాసమ్మ సువర?మ్మ, విజయలక్ష్మి టైగర్ బాబు, ముసలమడుగు రషీద్, జమాల్ ఖాన్, మహేబూబ్ బాషా, మాబాషా, హుషాన్ బాషా, మౌలాలి తో పాటు ఆయా కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలి

## కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు జ. లక్ష్మీ నరసింహ యాదవ్ ఆకాంక్ష

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు** :భోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో దిగవంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని లక్ష్మీ నరసింహ యాదవ్ గుర్తు చేశారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

# పూర్వ వైభవాన్ని తెచ్చిన 2011 ఆత్మీయ సమ్మేళనం

## ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్లలో హెచ్ పి ఎం గవర్నమెంట్ కాలేజ్ ఎయిడెడ్ హై స్కూల్ పాఠశాలలో 11-వ తేదీ శనివారం 2010-11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు పాఠశాలలో చదివి వివిధ వ ృత్తులలో ఉద్యోగ వ్యాపారాల స్థిరపడిన సుమారు 90 మంది విద్యార్థులు పాల్గొని విద్య నేర్పిన 20 మంది గురువులను ఘనంగా సత్కరించి గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాల చరిత్రలో అతి పెద్ద బ్యాచ్ ఇదేనని అంతేకాక పాఠశాల పూర్వం గాని ప్రస్తుతం గాని మార్కుల పరంగా ఈ బ్యాచ్ కు ఉన్న రికార్డును ఎవరూ తిరగరాయలేదని తెలిపారు. పాఠశాలకు విద్యార్థుల సౌకర్యం కొరకు బ్యాచ్ తరఫున కంప్యూటర్ ప్రింటర్ అందించడం జరిగింది.



## డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు కు ఘన సన్మానం.



**నందికొట్కూరు జనవరి 13 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన లింగాల నాగరాజు ను సోమవారం నందికొట్కూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ వెంకట్ రాముడు తన సహచరులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ నెంబర్ లింగాల నాగరాజుకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నందికొట్కూరు బా అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ వెంకటరాముడు మాట్లాడుతూ దళిత ఉద్యమాల్లో కీలకపాత్ర పోషిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత కోసం పాటుపడిన లింగాల నాగరాజును ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్గా ఎన్నుకోవడం సంతోషించేదగిన విషయం అన్నారు. తనపై ఉంచిన బాధ్యతతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం క ృషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, మండల నాయకులు ప్రసాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు గిత్త ప్రతాప్, నాగార్జున, దళిత సంఘాల నాయకులు మధు బాలస్వామి, టిడిపి నాయకులు పాల బాబు తదితరులు పాల్గొన్నారు.



## కైలాసవాహన సేవ

**శ్రీశైలం జనవరి 13 పల్లె వెలుగు** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో



కైలాసవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయబడింది.





# రంగవల్లులు... భోగి మంటలు..

## ఇళ్ళ ముందు రంగవల్లులతో అలంకరాలు ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని ఇచ్చే పండుగ



**జూపాడుబంగ్లా జనవరి 13 పల్లె వెలుగు** మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో ఆదివారం భోగి పండుగ కావడంతో పెద్ద ఎత్తున భోగి మంటలు యువత రాత్రంతా ఆటపాటలతో జాగారం చేశారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి పండుగ రోజు ఆ రోజున ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసి చలి కాచుకోవడం ఆనవాయితీ భగా అనే పదం నుంచి భోగి అనే మాట వచ్చినట్లు చెబుతారు . భగా అంటే వేడి లేదా మంట. కష్టాలు బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవునికి సమర్పించి ఉత్తర రామాయణంలో సుఖ సంతోషాలను ప్రసాదించాలని ప్రార్థించడం కూడా భోగిమంటల్లోనే అంతరార్థం తెల్లవారుజామునే సందడిగా గడుపుతూ పండగ నాడు ఎక్కువ జామున భోగిమంటలను ఇంట్లోని పాత వస్తువులను ఈ మంటల్లో వేస్తారు. జీవితంలో బాధలు తొలగి సుఖ శాంతులు కలగాలని ఆకాంక్షించారు. కొత్త కాలంతో పాటు వచ్చే మంచి మార్పులను ఆహ్వానించడానికి కూడా ఈ భోగి మంట సంకేతం.

# సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి





### -జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 13 . పల్లె వెలుగు**):నంద్యాల ... సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , మార్కొడ్ డైరెక్టర్ తులసి రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం పార్టీ కార్యాలయం నందు నంద్యాల పట్టణంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు వార్డుల్లో చెందిన మహిళలు ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ప్రతిబింజేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు,చెరుకు గడలు, పాలపొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు. చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు,మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగానిర్వహించడం జరుగుతుం దన్నారు. అలాగే గెలుపొందిన మహిళలకు బహుమతులను అందించారు ... అనంతరం హరిదాసు కీర్తనలు , గంగిరెద్దు విన్యాసాలతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది .. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి వార్డు అధ్యక్షులు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు








## 470 రకాల వెరైటీ వంటకాలు

### యానాంలో కొత్త అల్లుడికి బాహుబలి విందు



**యానం చీఫ్ బ్యూరో జనవరి 13 పల్లె వెలుగు** ప్రత్యేకత ఉంటుంది. పండగొచ్చిందంటే గోదావరి జిల్లాల ప్రజలు ఇంటికొచ్చే బంధువుల పట్ల కనబరిచే ఆప్యాయతకు అంతే ఉండదు. మర్యాదలతో చుట్టాల్ని కట్టిపడేయటంలో గోదావరి జిల్లాలకు మించినవారు లేరంటే అతిశయోక్తికాదు. ఇక ఇంటికొచ్చిన కొత్తల్లుడికి చేసే మర్యాదలు మరో స్థాయిలో ఉంటాయి.

కేంద్ర పాలిత ప్రాంతం యానాం వర్తకసంఘం గౌరవాధ్యక్షుడు మాజేటి సత్యభాస్కర్, వెంకటేశ్వరి దంపతుల ఏకైక కుమార్తె హరిణ్యకు గతేడాది విజయవాడకు చెందిన పారిశ్రామికవేత్త సాకేత్‌తో వివాహం జరిపించారు. కొత్త అల్లుడిని మొదటి సంక్రాంతి పండుగకు ఆహ్వానించి ప్రత్యేక విందునుఏర్పాటుచేసి ఆశ్చర్యపరిచారు.

శాకాహారం, పిండి వంటలు, స్వీట్లు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, శీతల పానీయాలు...ఇలా సుమారు 470 రకాలు చిన్న చిన్న కప్పులలో ఉంచి వాటిని అందంగా అలంకరించి అల్లుడు కుమార్తె ఇద్దరినీ విందుకు ఆహ్వానించారు. ఈ మెగా విందులో వంటకాలు చూసి అల్లుడు సాకేత్ ఉబ్బితబ్బిబ్బయ్యారు. అత్తవారింట్లో ఏర్పాటుచేసిన అపురూప విందును ఊహించలేదని.. శాకాహారంలో ఇన్ని రకాల ఉంటాయని ఇప్పుడే చూశాను అని అల్లుడు సాకేత్ తెలిపారు.






## శ్రీశైలం ఘనంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం. జనవరి 13 . పల్లె వెలుగు :** శ్రీశైలం లో ఘనంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మూడవనాడైన సోమవారం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, రుద్రపారాయణలు, చతుర్వేద పారాయణలు, చేయబడ్డాయి. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం, చండీహోమ కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి.కైలాసవాహన సేవ

ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సోమవారం సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది.

ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో కైలాసవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి.తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు





## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ గ్రామ శివారులలో డ్రోన్ కెమెరాలతో నిఘా



**కొత్తపల్లి : జనవరి 13 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐ పీ ఎస్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి గారి సూచనలతో సోమవరం కొత్తపల్లి గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. గ్రామ శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగింది.సంక్రాంత్రి సందర్భంగా కొత్తపల్లె లో మల్లేశ్వర స్వామి తిరునాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు అని, మండలంలో ఎలాంటి జూదాలు, పందేలు జరగకూడదు అని ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని తెలియజేయడమైనది.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పైన, రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించడం జరిగినది.



## ఆళ్లగడ్డ మాజీ జెడ్పీటీసీ సుద్దపల్లె చాంద్ బాషా అంతిమ యాత్రకు హాజరైన ఇరిగెల బ్రదర్స్.



ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సుద్దపల్లె చాంద్ బాషా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ శ్రీ ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారు , తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్య నారాయణరెడ్డి చాంద్ భాషా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగెల సుధాకర్ రెడ్డి , జున్ను ప్రసాద్ రెడ్డి, మిద్దె రామ పుల్లయ్య పెసరాయి చాంద్ బాషా, రాంపల్లె రామకృష? , డాలు రత్నమయ్య మరియు గ్రామ నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య, అర్జీ గారి శంకర్ ,సోనా దస్తగిరి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 13, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంక్రాతి పండుగను పురస్కరించుకొని కోడిపందాలు, పేకాట, జూదాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను కుటుంబం తో, బంధువులతో, మిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.



## కలెక్టర్ బంగ్లాలో అంగరంగ వైభవంగా భోగి మంటలు, రంగవల్లులు, గంగిరెద్దుల ఆటలు...






**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 13 పల్లె వెలుగు**
సంక్రాంతిని పురస్కరించుకొని తొలి రోజు భోగి సందర్భంగా సోమవారం కలెక్టర్ బంగాళాలో భోగి మంటలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ వేడుకలలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బంగళా మొత్తం రకరకాల విద్యుత్ బల్బులతో అలంకరించి, రంగవల్లులను శోభాయమానంగా తీర్చిదిద్దారు. భోగి మంటలు కనువిందు చేయగా, గంగారెద్దులు సందడి చేశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అన్ని ప్రాంతాల వారు జరుపుకొనే పెద్ద పండుగ సంక్రాంతి అని, ప్రతి ఒక్కరు బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాల మధ్య సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ ప్రతి ఇంటి ముందు భోగి మంటలు, రంగవల్లుల శోభతో దివ్యత్వం, కళా నైపుణ్యం గోచరిస్తాయన్నారు. స్నానం, దానం, పిత ృతర్పణం, దేవతలను పూజించడం వంటివి సంక్రాంతి పండుగలో భాగం అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మ దేవి రథోత్సవంలో పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ గారి సోదరులు ఎన్.రామకృష్ణరెడ్డి గారు మరియు తనయులు ఎన్. రాకేష్ రెడ్డి గారు.




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు :-** పెద్దకడబూరు మండలం హనుమ పురంలోని గ్రామ దేవత చౌడమ్మ దేవి రథోత్సవంలో పాల్గొన్న మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్. రామక ృష? రెడ్డి గారు మరియు నవ యువ నాయకులు ఎన్ రాకేష్ రెడ్డి గారు మరియు నీటి సంఘం డీసీసీ అధ్యక్షులు నరవ రమాకాంత్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న.. అనంతరం గ్రామ దేవత చౌడమ్మ దేవికి ప్రజలు మరియు నాయకులు కార్యకర్తలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సంక్రాంతి పండుగ అందరూ ఘనంగా చేసుకోవాలి



### తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి

**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 13 పల్లె వెలుగు**
సంక్రాంతి సంబరాలను విజయవాడ స్వగ ృమనందు ఘనంగా నిర్వహించిన రాష్ట్ర మంత్రి గారు కొలుసు పార్థసారథి కమలా లక్ష్మి దంపదులువిజయవాడ స్వగ ృహము నందు సంక్రాంతి సంబరాలు సతీ సమేతంగా పాల్గొని భోగి మంటను ప్రారంభించిన మంత్రి పార్థసారథి కమలాలక్ష్మీ

**సూర్య భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి..**
తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివ కొలుసు పార్థసారధి కమలా లక్ష్మీ దంపతులు రంగ రంగ వైభవంగా విజయవాడలోని తమ స్వగ ృహము నందు నిర్వహించారు మొదటిగా మంత్రివర్యుల పుణ్య దంపతులు భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించి గంగిరెడ్డిల భస్వన్న విన్యాసాలు తిలకించి భస్వన్న ఇచ్చే గౌరవ వందనం స్వీకరించి తిలకించారు అనంతరం కమలా లక్ష్మీ గారు గాలి పాతంగులను గాలిలోకి వదిలి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మంత్రి దంపతులు

**తదనంతరం మంత్రి పార్థసారధి మాట్లాడుతూ**
తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.
సంవత్సరం మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని, ఇది రైతుల పండుగ అన్నారు.
సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి పండుగ అని మంత్రి గారు పేర్కొన్నారు. సూర్య భగవాణుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.
ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.
నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివ ృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి ప్రక ృతి సహకరించాలని దానికి ఆ సూర్య భగవానుడి కరుణా కటాక్షం ఉండాలని అన్నారు సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రక ృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.నూజివీడు నియోజకవర్గం అభివ ృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు.
రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో అభివ ృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు వారి సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు రాష్ట్ర అభివ ృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివ ృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివ ృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు త్వరలో చింతలపూడి ప్రొజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు అలాగే గొప్ప విజన్ ఉన్న యువనాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు ఎంతో అనుభవం చిత్త శుద్ధి ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి



అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి
20 కోట్లతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ,20 కోట్లతో అభివ ృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు
ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం
ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివ ృద్ధికి క ృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు క ృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు.రాష్ట్రంలో రూ.16 వందల కోట్లతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. వికలాంగులకు రూ,6 వేలు,ఫెంక్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివ ృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు.ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని రాష్ట్రంలోని 61 లక్షల మంది వ ృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు.

## భోగి వేడుకల్లో కేటీఆర్, హరీశ్ రావు, కవిత..

### ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలు హాజరైన కేటీఆర్, హరీశ్, కౌశిక్ రెడ్డి తదితరులు కేబీఆర్ పార్క్ వద్ద వేడుకల్లో పాల్గొన్న కవిత



రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు హరీశ్ రావు, పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
మరోవైపు కేబీఆర్ పార్క్ వద్ద తెలంగాణ సంస్క ృతి ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... హైదరాబాద్ నడిబొడ్డున పల్లె వాతావరణాన్ని స ృష్టించి భోగి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. భోగి అంటేనే ప్రతికూలతలను విడిచిపెట్టి కొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్లడమని అన్నారు




# సీఎం చంద్రబాబు పాలనతో సంక్షేమ స్వర్ణాంధ్ర ఆవిర్భావం





### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పెనుకొండ చీఫ్ బ్యూరో జనవరి 13పల్లె వెలుగు**
సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వరా?ంధ్రగా ఆవిరవీస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి సవిత ఆధ్వర్యంలో జరిగాయి.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమం అమలు చేస్తూనే మరోవైపు సంపద స ృష్టికి అనేక పరిశ్రమలను సీఎం చంద్రబాబు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాలతో రైతులు సహా అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం నెలకొందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వరా?ంధ్రగా ఆవిరవీస్తోందన్నారు. ఓ ప్రశ్నకు మంత్రి సవిత సమాధానమిస్తూ, పనికిరాని వస్తువులను భోగి మంటల్లో వేయడం సాంప్రదాయమని, ఇప్పటికే ప్రజలు కొన్నింటిని మంటల్లో పడేశారని పరోక్షంగా వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**ఘనంగా సంక్రాంతి సంబరాలు**

జూనియర్ కళాశాల మైదానం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో నియోజక వర్గానికి చెందిన వేలాది మంది మహిళలు, యువకులు ఉత్సాహం పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. నాయకుల మధ్య టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. కోడిపందెలు, పొట్టేళ్ల తో పోటీలు, గాలిపతాలు వేగరవేయడం హరిదాసు కథలు, వంటి సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి బహుమతికి 10000 రెండో బహుమతికి 5000 మూడో బహుమతికి 3000 తో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రదానం చేశారు. మహిళలు వేసిన ప్రతి ముగ్గునూ మంత్రి పరిశీలించి, అభినందలు తెలిపారు. మంత్రి సవిత స్వయంగా ఎద్దుల బండి నడిపారు. పిల్లలు సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.